# ద్రవిడ వర్శిటీలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**తేది:08.01.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వర్శిటీ బోధనా సిబ్బంది పాలాభిషేకం చేశారు. రాష్ట్ర వర్శిటీల్లోని అధ్యాపకులకు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జీవో నెం.39 విడుదల చేయడంపై వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, బోధనా సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ వర్శిటీ మెయిన్ గేటు ఎదుట "థ్యాంక్యూ సిఎం సార్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకాం, పూలాభిషేకం చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... వర్శిటీల్లోని అధ్యాపకులకు మూడేళ్ళ పాటు పదవీ విరమణ వయస్సు పెంచడం చాలా సంతోషించదగ్గ విషయమని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి జిపిఎస్‌ను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు.

రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... వర్శిటీల్లోని అధ్యాపకులకు రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్ళకు పెంచడం, సిపిఎస్‌ను రద్దు చేసి జిపిఎస్ స్కీమును అమలు చేయడం లాంటి నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం లాంటివి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యపడుతుందని అన్నారు. వర్శిటీల్లోని అధ్యాపకులు కేవలం జీతంతోనే జీవనం సాగిస్తారని.. అలాంటి అధ్యాపకులకు  జిపిఎస్ స్కీము అమలు ద్వారా రిటైర్మెంట్ తరువాత వారి బేసిక్ శాలరీ నుండి 50 శాతం అందుకుంటారని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయానికి త్వరలోనే 52 నాన్-టీచింగ్ పర్మనెంట్ ఉద్యోగాలు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అనంతరం వర్శిటీ బోధనా సిబ్బంది కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలను చల్లి థ్యాంక్యూ సిఎం సార్.. అంటూ నినాదాలు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


IN



